కథ

# 'కుంకం బరిణె'

వి.వి.బి.రామారావు

మన పెద్దల సూక్తులలో పరస్పర విరుద్ధాలూ ఉన్నట్టు కనిపిస్తాయి. 'ఆలస్యం అమృతం విషం' అని చెబుతారు. తొందరపడి ఏ పనీ 'చెయ్యకు' అని చెబుతారు. ఈ రెండింటిలో ఏది ఎప్పుడు స్మరణకు తెచ్చుకుని పాటించాలీ అన్నది వ్యక్తికి వివేకమే చెప్పాలి. వివేకం ఆలోచన వలనే రావాలి.

'గతం నస్మరామి' అంటారు. ఈ నానుడి రావాల్సిన అవసరం ఒక రకంగా మనం ఊహించుకోవచ్చు. ఒకాయన ఎవరో తనకు అపకారం చేస్తే ఉండవచ్చు. లేదా చేసిన మేలు మరిచిపోవచ్చు. కోపం తెప్పించవచ్చు. అంతమాత్రంచేత అతనికి అవసరమొచ్చి పలకరిస్తే చీదరించకూడదు. ఎందుచేతంటే గతాన్ని ఆ సందర్భంలో తలుచుకోకూడదు.

ఇంతకీ ఈ ఉపోద్ఘాతమంతా దేనికంటే గతాన్నీ తలచుకోవాలి. మంచిని పెంచుకోవడానికి ఇది.– అంటే గతాన్ని గుర్తు తెచ్చుకోవడం – మంచిని పెంచుకోవడానికి ఉపకరిస్తుంది. మంచి అంటే జ్ఞాపకం వచ్చింది పూజ చేసుకుంటూ దండదా 'దేవుడిపెట్టె' మీద ఉన్న కుంకంబరిణె చూసి రోజూ చూసేదే అయినా ఒక్కొక్కసారి ఒక్కొక్క వస్తువును చూస్తే మనసు గుండ్రాలలోకి వెళ్ళిపోతుంది.

కంచూ–ఇత్తడీ బరిణె బరువుగా ఉంటుంది. ఎప్పుడూ తూచలేదు కాని సులువుగా అరకేజీ బరువు వుంటుంది.

సారెతో పాలు అమ్మమ్మ తనకు ఇచ్చిందని అమ్మ చెప్పడం నాకు బాగా గుర్తుంది. అమ్మపోయి మూడు దశాబ్దాలు దాటిపోయాయి. బరిణె చూసినపుడు తరచుగా గతం కళ్లముందు కదలాడుతూనే ఉంటుంది. అమ్మ ఆశీర్వాదం నాకు ఆ బరిణె. అమ్మ నాకు మిగిల్చిన ఆస్తి.. మరి 'గతం నస్మరామి' అనేస్తే 'అహా!' అనేసి ఊరుకోగలనా?

అరవైయేళ్ళ క్రిందటి మాట! రూపాయికి నువ్వులనూనె సుమారు మూడు కేజీలు వట్టే కంచు చెంబులు మరి దేనితోనూ కొలవనవసరం లేకుండా 'మచ్చిగాడు' నింపి ఇచ్చేసేవాడు. నువ్వులనూనె – తెలకలిచ్చి జ్ఞాపకం రావడానికి కారణం గానుగాడిన నువ్వులనూనె దేవుడి దీపానికి శ్రేష్టం. ఇది మీకు తెలిసిన విషయమే. రోజూ దేవుడికి దీపం పెట్టుకునే పాతకాలం వారందరికీ!

– నేను పదేళ్ళ వాడినేమో –

అమ్మ కంటనీళ్ళు పెట్టుకుంటూ దేవుడిపెట్టె దగ్గర నిలబడి మెడలో నుంచి పుస్తెలు తీసి – జాగ్రత్తగా శతమానాలు విప్పి – వాటి స్థానంలో ఓ పసుపుకొమ్ము కట్టుకోవడం నా కళ్ళలో ఈ రోజుకూ మెదులుతుంటుంది.

నాన్న వంక చూశాను. ఆయన అటు వంక తిరగడం మాత్రం గుర్తుంది.

"సత్యం గారింటికి వెళతా! మంచివాడు. అడిగినప్పుడెన్నడూ కాదనలేదు..."

అమ్మ కన్నీళ్ళు కుక్కుకుని నన్ను దగ్గరకు తీసుకుంది.

"అమ్మా, సత్యంగారంటే మా క్లాసు మాష్టారేనా?"

"ఆc!" అంది. అందులో ఎంత అసహ్యం ఉందో నాకు అప్పుడు తెలియలేదు.

ఆ తరువాత తెలుసుకున్న దేమంటే – ఇంటి ఖర్చులకి కావలసిన దానికీ, నాన్న సంపాదించగలిగిన ఆదాయానికీ ఏ మాత్రం పొంతన లేకపోవడమనే సత్యం.

అవన్నీ ఇప్పుడు నేననుకుని ప్రయోజనం లేదుకాని – వేదన తప్పదు మరి. ఇంటిలోని మగాడి దుబారాని ఆపగలిగిన 'ఆడది ఒకటొకటీ ఉన్నవి కాస్తా ఒలిచి ఇచ్చేయడం చేయగలదు.

అమ్మ శతమానాలు సత్యం గారింటి వెళ్లి అప్పటి వరకూ వెళ్లిన వాటిలో కలిసిపోం అవి మళ్లీ అమ్మ కంటపడలేదు.

మేం ఇద్దరమూ మా అమ్మానాన్నల మగ పిల్లలమే. మాకు అక్కలూ, చెల్లాయిలూ లేర

– కష్టాలు ఒంటరిగా రావు. నా హఠాత్తుగా కడుపునొప్పితో కన్నుమూశారు.

నేనా అప్పటికి అయిదో ఫారం న్నా. క్వార్టర్లీ పరీక్షలైనా కాలేదు.

మా నాన్నతో పనిచేసిన చిరుద్యో నన్ను అక్కున చేర్చుకున్నారు. స్కూలు చదువు కావలసిన ఏర్పాట్లు చేస్తానన్నారు. అమ తమ్ముడూ మా పెద్దమ్మగారింటికి వెళ్లి – తమ్ము అక్కడ బడిలో చేరాడు.

కొద్దిరోజుల్లో నాకు కాస్త కుదటపడే స్థి ఏర్పడింది. అమాయకత్వంతోపాటు, నోరు మం ఉంటే ఊరు మంచికి కొదవ ఉండదు. నా నహెూయ్యాజీ అంతంతమాత్రమే అయి సామాన్య సంసారం. ఒక నాలుగు రోజుల్లో నన మాతృసప్తకానికి అప్పగించారు. బస వారింటే

సంపదల గురించి నాకు ఆ రోజు ఏమీ తెలియకపోయినా నాకు కడుపునిండా తమ పిల్లలతోపాటు చూసుకున్న వారందర మాతృమూర్తుల జాబితాలో ముం రావలసినవారే – సంపన్నులే.

బడిజీతాలు కడతామని కొందరంటే బడి తరువాత యిళ్లకి వచ్చి పదిమందితో కలి చదువుకోమని కొందరు మాష్టార్లు నన ప్రోత్సహించారు.

...ఎస్సెల్సీ అయ్యాక పుణ్యాత్ముల ఆశీర్వచనాలు, అండదండలతో విజయనగరం కళాశాలలో చేరా – చల్లని దేవుడు సింహాచల స్వామి విద్యార్థి భోజనసత్రంలో పద్దు దొరికింది... తమ్ముడూ ఎస్సెల్సీ వరకూ ఇబ్బంది లేకుండా – అక్కడ మాదిఎటూ కంటికి కనపడే ఆస్తి లేని – మా ఊరుకి, తల్లుల దగ్గరకే వెళ్ళిపోయాడు.

నేను కాలేజీలో చేరిన తరువాత నాకు మెరిట్ స్కాలర్‌షిప్ వచ్చింది. పెద్దలప్రేమ – భగవంతుని ఆశీస్సులు, దయ వలన చాలా పెద్దవాడిని కాగలిగాను అనుకుంటూ తృప్తిగా జీవిస్తున్నాను.

కాని దమ్మిడీ లేని రోజులు గుర్తొస్తూనే ఉంటాయి. కుంకంబరిణె గురించి చెబుతున్నాను కదూ!

నేను కాలేజీలో చదువుతుండగా అమ్మకి జ్వరం వచ్చింది. లంఖణానికి లొంగక మందు వేయవలసి వచ్చింది. రెండు మైళ్ళు నడిచి రాగలిగాను అమ్మను చూడడానికి. మందుకి చేతిలో దమ్మిడీ అయినా లేదే. నా మనసు ఊరుకోలేదు.

"నాన్నా... ఇదిగో... ఈ బరిణె తీసుకువెళ్లి కొత్తపేటలో మనవాళ్లు శర్మగారు ఉన్నారు. ఇది వుంచుకొని రెండో మూడో పట్టుకురా.. ఉన్నప్పుడు ఇచ్చేసి తెచ్చుకుందాం."

చాలా రోజుల క్రిందట అమ్మతో కొత్తపేట వెళ్ళడం గుర్తొచ్చింది. బరిణెని కాగితంలో చుట్టి చేతిలోనే బంతిని పట్టుకున్నట్టు పట్టుకున్నాం. జేబులో పెట్టుకోబేతే చాలా బరువనిపించింది. ప్యాంటు జేబు అప్పటికే చిరిగి ఉంది.

నడుస్తూ ఉంటే అమ్మలు జ్ఞాపకం వచ్చారు. "నీకెప్పుడు ఆకలేసినా ఇక్కడికిరా పిల్లలకోసం ఏమిచేసి ఉంచుతూనే ఉంటా. నీకూ పెడతా..." ఏ రోజు ఎవరికి అవకాశం లేకపోయినా భోజనం వేళకి వచ్చెయ్. ముందు చెప్పవలసిన అవసరం లేదు... ఒరేయ్, నువ్ చాలా పెద్దవాడివవుతావ్! దేవుడు క్రూరుడు కాదు. ఇప్పటి నీ కష్టాలు – ఆయన దయతో నీకిచ్చినవే... కష్టాలు రావడం కూడా భగవదనుగ్రహమే అని తెలిసినవారు నమ్ముతారు" రామం మేష్టారు నాతో ఒకరోజు అన్న మాటలు.

శర్మగారిల్లు వచ్చేసింది. నడక ఆయాసం మూడు రూపాయలు కావాలి అనిపించనేలేదు. ఎంత వేగం వీలయితే అంతే తొందరగా...

కొత్తగ్రహారం నుంచి కొత్తపేట కనీసం మూడుమైళ్ళు ఉంటుంది. కన్యకా అమ్మవారి గుడి పక్కనుంచి పార్కుగేటు దాటి, బస్‌స్టాండ్ పక్కనుంచి నీళ్ళట్యాంకు దరినున్న కొత్తపేట నలభై నిమిషాలలో చేరుకున్నా.

"చాలా రోజులకు వచ్చావ్, నాయనా, రా, కూర్చో," అంటూ ఆవిడ పలకరించింది. నేను కాసేపు తటపటాయించి ఆవిడ చూపిన బల్లమీద కూచున్నాను. "అమ్మ పెద్దమ్మా పెదనాయానా, అంతా కులాసా?"

నేనెలా మొదలు పెట్టాలా అని ఆలోచిస్తుంటే ఆవిడే అమ్మ గురించి అడగడం సంతోషమనిపించింది. ఇంకెందుకు ఆలస్యం!

"అమ్మకి జ్వరమండీ... రెండు రోజులైంది. ఇంకా మందు వేయలేదు... ఇది ఉంచుకుని మూడురూపాయలు ఇస్తే తొందరలోనే వచ్చి లెక్క ఇచ్చి తీసుకునిపోతా!"

బరిణె కాగితం పొట్లం నుంచి తీసి బల్లమీద పెట్టాను.

"అయ్యో! నాయనా ఆయన ఇంటిలో లేరు. నా దగ్గర డబ్బులుంచరు..."

"ఎప్పుడొస్తారమ్మా" చనువుగా అడిగాను.

"తెలీదు నాయనా, ఎక్కడికి వెళ్ళేదీ చెప్పరు."

నేను అటూ ఇటూ చూస్తూ మౌనంగా కూచ్చున్నాను. నిముషం నిముషానికీ ఆత్రం ఎక్కువౌతుంది. ఏం జ్వరమో ఏమిటో...

ఒక అరగంటయి ఉంటుంది. 'ఆయన' వచ్చి నన్ను, బల్లమీద బరిణెనీ చూసి లోపలికెళ్లిపోయారు.

కాసేపట్లో నాకు లోపల నుంచి ఆయన గొంతు "పిల్లవాడిని పెద్దచదువులకే పెట్టాం... మనకే కటకటగా ఉంది... మనమేం సాయం చేయగలం!"

నేను మరి ఆగకుండా బరిణె కాగితంలో చుట్టుకుని ఇంటి ముఖం పట్టాను.

ఆ తరువాత ఏం చేశామో, జ్వరం ఎలా తగ్గిందో నాకు గుర్తులేదు.

కాలేజీ చదువైపోయి ఉద్యోగంలో జేరి ఊపిరిపీల్చుకో గలిగాను. దైవకృప.

ఢిల్లీ వెళ్ళవలసి వచ్చి అక్కడ మావాడొకడికి ఫోన్‌చేసి ఫలానా రైలు కొస్తున్నానని చెప్పి బయలుదేరాను.

చలికాలం. దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ న్యూఢిల్లీ చేరేసరికి ఐదున్నరయింది. తెల్లవారలేదు. ఎముకలు కొరికే చలి అంటే – దక్షిణాది నుంచి వెళ్లిన వారికి, అదీ మొదటిసారిగా, ఏమిటో ప్రత్యక్షంగా తెలుస్తుంది.

ప్లాటుఫారం మీద దిగి సూట్‌కేసు పట్టుకొని అతడెటు వస్తాడా అని చూస్తున్నా, ఉన్న ఊలు బట్టలన్నీ ఒంటిమీదే ఉన్నా చలి గజగజలాడిస్తోంది.

ఒక పదినిముషాల తరువాత మావాడొచ్చాడు. – "రావడం ఆలస్యమైంది. రాత్రి నిద్రలేదు... ఇంత ఉదయాన్నే ఆటోకూడా దొరకడం కష్టమైంది..." అంటూ ఆటోలో కూచోగానే మావాడు మొదలుపెట్టాడు.

"నిద్రలేదా? కారణం?"

"మనవాడే, కొత్తపేటలో శర్మగారి అబ్బాయి ఇక్కడ పెద్ద చదువులు చదవడానికి వచ్చాడు. నారూమ్‌లోనే ఉంటున్నాడు. ఇద్దరం మెస్‌లో తింటూ కాలక్షేపం చేస్తున్నాం. చలి ఎక్కువైంది. స్నానం చెయ్యవద్దంటే వల్లకాదని తలమీద నుంచి చన్నీళ్ళు స్నానం చేస్తున్నాడు.. జ్వరం వచ్చింది. న్యుమోనియా అన్నారు... రాత్రికి రాత్రి జ్వరం ఎక్కువైపోయి నిన్న ఉదయం పోయాడు... పోలీసులు.. తర్వాత రాత్రి పడుకునేసరికి పన్నెండు..."

"కుంకం బరిణె...." తీరా నోటినుంచి ఆమాట వచ్చాక తక్కున ఆగిపోయాను.

ఆటో కుదుపుకు ఆగినట్టు నటించాను..

"కుంకం బరిణె?" మావాడు నా వంక చూశాడు – నమ్మలేనట్టు.

"కుంకం బరిణేమిటి? నేను చటుక్కున అడిగాను. "ఏమంటే నువ్ ఏం వినిపించుకున్నావో దబాయించేశాను.

– నాకు కుంకం బరిణె అంటే ఏం జ్ఞాపకం వచ్చిందో అది చెప్పడం అంత సులువుకాదు.

'గతం నస్మరామి' అని జ్ఞాపకం తెచ్చుకుని వాల్‌పోస్టర్ చూపిస్తూ, "సినిమా చూశావా?" అని అడిగాను – అతడి దృష్టి మరల్చడానికి.